

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 10 సెప్టెంబర్ 2025




వైకాపా మాజీ మంత్రి ప్రధాన అనుచరుడే కాంట్రాక్టర్

రాష్ట్రంలో దేవాలయ నూతన నిర్మాణాలన్నీ అతనికే..

పేరుకే కాంట్రాక్టర్ పనులకు మరో ఇద్దరు కాంట్రాక్టర్లు


పనులు పూర్తికాకనే మరో 35 లక్షలకు ఇంజనీర్ గ్రీన్ సిగ్నల్

ఆలయ నిర్మాణంలో అసలు ఏమి జరుగుతుందో అనుమానాలు

ఆరిమణి గంగమ్మ ఆలయంలో కొనసాగిన విచారణ

వెలుగు చూడని నిజమైన నిజాలు

## ఎస్ఆర్‌పురం ఆరిమణి గంగమ్మ ఆలయ నిర్మాణంలో



# గోల్‌మాల్-3

**చిత్తూర్ బ్యూరో మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టు నందు వెలసిన ఆరిమణి గంగమ్మ ఆలయ పునఃనిర్మాణంలో లక్షల రూపాయలు గోల్మాల్‌కు గురైంది. పనులు పూర్తి స్థాయిలో చేయకుండానే పూర్తి చేస్తున్నట్లు సుమారు 80 లక్షల రూపాయలకు పైగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి నిధులు స్వాహా చేసిన విషయం నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందు తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆలయ నిర్మాణంలో నిజాలను త్రవ్వేకొద్దీ అవినీతి బయటపడుతూనే ఉంది. ప్రధానంగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసి నిధులు విడుదల చేసింది. ఆ నేపథ్యంలో ప్రభుత్వం మారడంతో అధికారంలోకి వచ్చిన గత పాలకులు కొంతమంది ఇబ్బడి ముబ్బడిగా అవినీతి అరాచకాలను పెంచి పోషించి ఆ భూములు ఈ భూములు అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ భూములను స్వాధీనం చేసుకోవడమే కాకుండా దేవాలయ నిర్మాణాలను కూడా వదలకుండా అందులోనూ తమ చేతివాటాన్ని ప్రదర్శించి కోట్ల రూపాయలను మింగారని ఆరోపణలుగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ కోవలోనే ఎస్ఆర్ పురం మండలంలో వెలసిన ఆరిమణి గంగమ్మ దేవాలయ నిర్మాణం ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం ఒక కోటి 85 లక్షల రూపాయలను కేటాయించగా అందుకు సంబంధించిన పనులను పుంగనూరు నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన గత ప్రభుత్వంలోని ప్రధాన మాజీ మంత్రి ప్రధాన అనుచరుడు టెండర్ను దక్కించుకొని ఆ పనులను అతను చేయకుండా ఎస్ఆర్ పురం మండలానికి చెందిన మరో వ్యక్తికి అప్పగించి పనులను ప్రారంభించినట్లు తెలిసింది, ఆ కాంట్రాక్టర్ కూడా అతని రెడ్డి వర్గానికే చెందినవాడు కావడంతో ప్రారంభించిన పనులు పూర్తికాకుండానే ఇంజినీరు సహాయంతో పనులు 70 శాతం మేరకు పూర్తయినట్లు ధ్రువీకరించి మొదటి విడతలో 80 లక్షల రూపాయలను విడుదల చేసుకున్నారు.

మిగతా 2లో..






## యూరియా పంపిణీని పరిశీలించిన కలెక్టర్

- జిల్లాలో 2000 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉంది
- రెండు రోజుల్లో 1000 టన్నులు దిగుమతి చేసుకుంటాం





**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని ఫారెస్ట్ గెస్ట్ ఆవరణంలో మంగళవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పలమనేరు ,పుంగనూరు నియోజకవర్గాలలో ఆర్.ఎస్. కె లలో రైతులకు యూరియా పంపిణిపై పరిశీలించామని. రెండు రోజుల్లోనే జిల్లాలో రైతులకు 15వేల మెట్టి టన్నుల యూరియాను పంపిణీ చేయడం జరిగిందని, ప్రస్తుతం జిల్లాలో 2000 మెట్రిక్ టన్నుల యూరియా నిలువ ఉందని .రాబోయే రెండు రోజుల్లో 1000 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అవుతుందని, ప్రతి రైతుకు ఎకరాకు రెండు మూటలు యూరియా ఇస్తారని తెలిపారు.

వివరాలు 2లో




తిరుపతిలో జాతీయ మహిళా సాధికారిత

## కాన్ఫరెన్స్ నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

5లో..

## శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఘనంగా చెయ్యండి

నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య

వివరాలు 8లో



## 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

5 మంది స్మగ్లర్లు అరెస్ట్



2లో..

# స్వచ్ఛ కుప్పం సాధనే లక్ష్యంగా అభివృద్ధి

- మున్సిపాలిటీలో చెత్త తొలగింపునకు నూతన్ కంప్యాక్టర్ వాహనం
- స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ప్రజలకు ఆరోగ్యవంతమైన, సౌకర్యవంతమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని స్వచ్ఛతను మరింత మెరుగు పర్చేందుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందిన కంప్యాక్టర్ వాహనాలు ఉపయోగకరంగా ఉంటాయని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ,కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్,టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్అన్నారు.కుప్పం పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహం ఎదుట కుప్పం మున్సిపాలిటీకి నూతనంగా మంజూరైన కంప్యాక్టర్ వాహనాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం,ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కడ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛ్ కుప్పంలో భాగంగా చెత్త సేకరణ లేటెస్ట్ టెక్నాలజీ అత్యాధునిక టెక్నాలజీతో 14 టన్నుల చెత్తను తరలించే ఈ వాహనాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ వాహనం వినియోగించి పురపాలక సంస్థ పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు వినియోగించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము,కౌన్సిలర్లు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్,సోమశేఖర్ ,సురేష్ నాయుడు, జగదీష్, సోము, వేణు, క్లస్టర్ ఇంచార్జి కన్నన్, జనసేన ఇన్చార్జ్ నరేష్,బిజెపి ఇంచార్జ్ తులసి నాథ్, యూనిట్ ఇంచార్జ్ లు వేణు, రోహిత్ మరియు తెలుగు దేశం నాయకులు ఆర్ ఆర్ రవి, మాజీ ఎంపిటిసి ఉమాపతి నాయుడు,నాగార్జున, మహిళలు తురుముగల్, శారదమ్మ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అన్నదాత పోరుకు తరలిన వైసీపీ శ్రేణులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త కృపా లక్ష్మి ఆధ్వర్యంలో అన్నదాత పోరు కు వెదురుకుప్పం మండలంలోని వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు. మంగళవారం చిత్తూరు ఆర్డీవో కార్యాలయంలో చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి వెదురుకుప్పం మండలం నుండి వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని, ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలంటూ ప్లకార్డులు ధరించి చిత్తూరుకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీని పరిశీలించిన కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

### పుంగనూరు రోడ్డు సమస్యలు త్వరలోనే పరిస్కారిస్తాం.. జిల్లా కలెక్టర్




పుంగనూరు-ముళభాగల్, రామసముద్రం రోడ్డు మరమ్మత్తు పనులకు సంబందించి స్పెషల్ గ్రాంట్స్, ఎంపి నిధులను పరిశీలించి శుక్రవారం సమావేశం నిర్వహించి వెంటనే రోడ్డు మరమ్మత్తు లకు ఏర్పా ట్లు చేస్తామని. టిడ్కో ఇండ్లు వద్ద రేషన్ షాప్ ఏర్పాటుకు సివిల్ సప్లై వారి ద్వారా చర్చించి అవసరం ఉందంటే తప్పకుండ రేషన్ షాప్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ రాము, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆర్ ఐ పనింద్ర ,టిడిపి సీనియర్ నాయకులు సివిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సమీపతి యాదవ్ ,ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామయ్య ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతిబ్యూరో, మేజర్న్యూస్ :** రాజంపేట అటవీ పరిదిలో 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఐదు గురు స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. టాస్మ్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ రాజంపేట అటవీ పరిధిలోని ఎస్ఆర్ పాలేం ఫారెస్ట్ బీటులో కూంబింగ్ చేపట్టారు. రాళ్ళ మడుగు తుమ్మల బైలు జంక్షన్ వద్ద కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు వారిని సమీపించడంతో ఆ వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారు. వారి వద్ద 9 ఎర్రచందనం దుంగలు లభించాయి. ఆ దుంగలను స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తులను విచారించగా వారు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించారు. దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వేదికగా గత మూడు రోజులు పాటు జరిగిన జీవన నైపుణ్యాలు శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఇందులో డాక్టర్ సంజీవ్ కుమార్ పాల్గొని మహిళ వర్సిటీ అధ్యాపకులకు అనేక జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. గత రెండు రోజులుగా మహిళా వర్సిటీ అధ్యాపకులు మూడు గ్రూపులుగా విభజిస్తూ వారికి రకరకాల అంశాలపై చర్చలు జరిపి రోల్ ప్లే ద్వారా వారిలో సృజనాత్మక ఆలోచనలు విశేషాత్మక ఆలోచనల గురించి వివరించారు. ముగింపు కార్యక్రమానికి మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ వి ఉమ హాజరై అధ్యాపకులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఇందులో ప్రొఫెసర్ జాన్ సుష్మ, డాక్టర్ పి భార్గవి పాల్గొన్నారు.

## ఎస్ఆర్పురం ఆరిమణి గంగమ్మ ఆలయ నిర్మాణంలో గోల్మాల్-3

మొదటిపేజీ తరువాయి

అయితే తిరుపతి నుండి వచ్చిన ఇంజనీర్ నీతి నిజాయితీగా పనిచేయ కుండా కేవలం 20% పనులను చేసి ఉన్న వారి మాటలకు లొంగి వారిచ్చే ఆమ్యామ్యాలకు తలొగ్గి వారు చెప్పినట్లు 70% పనులు జరిగిన ట్లు నివేదించినట్లు కూడా తెలుస్తోంది. నిజమైన ఇంజనీర్ అయితే కంటి మేరకు కనిపిస్తున్న పనులకు 70 శాతం పూర్తి చేసినట్లు ధ్రువకేరించే ప్రసక్తే ఉండదు అయితే ఇతగాడు ఎందుకు అలా చేశాడో ఆ అమ్మవారికి తెలియవలసి ఉంది. అమ్మవారి నిధులను దోచుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్న ఈ ముఠా పూర్తిగా చేయని పనులకే 80 లక్షలు వసూలు చేసుకోవడమే కాకుండా అదనంగా మరో 35 లక్షలు అమ్మవారి సొమ్మును దోచుకునేందుకు అదే ఇంజనీర్ ద్వారా మరికొంత పనులు పూర్తి చేసినట్లు అందుకు సిఫార్సు చేసినట్లు కూడా తెలియ వస్తోంది. అయితే పనులు ప్రారంభించి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఈ వైసీపీకి చెందిన మాజీ మంత్రి ప్రధాన అనుచరుడు ఇష్టానుసారం అమ్మవారి సొమ్మును దోచేయడమే ధ్యేయంగా పెట్టుకుంటున్నాడు. పేరుకేమో కాంట్రాక్టర్ దక్కించుకున్న ఇతగాడు గత నాలుగు సంవత్సరాలుగా మరో ఇద్దరికీ పనులు పురమాయించి వారిని కూడా తన అవినీతిలో భాగస్వాములుగా చేసుకున్నాడు. ఇక వారు కూడా వారి స్థాయిలో అవినీతికి పాల్పడుతూ అమ్మవారి సొమ్మును దర్జాగా దోచుకుంటున్నారని తెలియ వచ్చింది. మాజీ మంత్రికి కుడి భుజంగా ఉన్న ఈ అనుచరుడు పుంగనూరు లోనే ఉంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఏ దేవాలయంలో ఏ పనులు జరిగినా తనకే దక్కాలంటూ ఆ పనులను దక్కించుకుంటూ ఏ ఒక్క పనులు కూడా పూర్తి చేయకుండానే మొత్తం పనులను పూర్తి చేస్తున్నట్లు పూర్తిస్థాయిలో బిల్లులను స్వాహా చేసి అందులో వచ్చిన అక్రమాదాయంలో తనకు అండగా ఉన్న కొంతమంది అధికారుల నుండి మంత్రుల వరకు ముట్టజెప్పి నేటికీ పనులను చేస్తూ ఉండడం బట్టి చూస్తే ఇతగాడు దేవాలయాలకు సంబంధించిన కోట్ల రూపాయల పనులలో ఎంతటి అవినీతికి పాల్పడుతున్నారు అర్థమవుతుంది. ఇతగాడిని పట్టించుకున్న కూటమి నాయకులు ఎవరు లేకపోవడంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా ఈ త్రిమింగళ కాంట్రాక్టర్ బిల్లులపై బిల్లులు పెడుతూ దర్జాగా దేవాలయాలను సొమ్మును దర్జాగా దోచుకుంటున్నాడని కూడా తెలుస్తోంది. గత ప్రభుత్వంలో అయితే ఇతని ఆగడాలు కొనసాగినాయేమో కానీ కూటమి ప్రభుత్వంలో కూడా ఇతని ఆగడాలు ఇలాగానే కొనసాగుతూ ఉండడంతో ఈ కూటమి ప్రభుత్వంలో కూడా కొంతమంది ఇతగాడి వలలో పడి అతగాడు ఇచ్చే ఆమ్యామ్యాలకు అండగా ఉన్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. అంతేకాకుండా ఈ కాంట్రాక్టర్ కేవలం ఒక ఎస్ఆర్ పురం మండలం ఆరిమాని గంగమ్మ ఆలయ నిర్మాణంలోనే ఇన్ని లక్షలకు అవినీతికి పాల్పడ్డాడని ఆరోపణలు ఉంటే మిగిలిన దేవాలయాలకు సంబంధించి ఏ మేరకు అవినీతికి పాల్పడి ఎన్ని కోట్ల రూపాయలను దోచుకొని ఉంటాడో అర్థం అవుతోంది. అలాగే నేటి దినపత్రిక సూర్య వరుసగా ప్రచురిస్తున్న కథనాలకు స్పందించిన కార్యనిర్వహణ అధికారి సోమవారం ఆరిమాని గంగమ్మ ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో విచారణ జరిపి ఆ విచారణలోని నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది. ఈ వైసీపీ కాంట్రాక్టర్ గురించి అతను జిల్లాలో మరి కొన్ని దేవాలయాల నిర్మాణాలలో చూపుతున్న చేతివాటాన్ని నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో పాఠకుల ముందు తీసుకురానున్నది. అలాగే ఆరిమాని గంగమ్మ ఆలయ నిర్మాణంలో అవినీతిని ప్రోత్సహించి ఆ కాంట్రాక్టర్కు పుష్కలమైన అండదండలను సహకారాలను అందించిన ఓ ఇంజనీర్ అతని తీరు అలాగే ఇతగాడు ఆలయ నిర్మాణానికి సంబంధించి పనులు చేయాలని పురమాయించిన మరో ఇద్దరు కాంట్రాక్టర్ ల గురించి కూడా మీ ముందుకు తీసుకురానున్నాము.

## ఉచిత వైద్య శిబిరం.. పేద ప్రజల కంటికి పెద్ద వరం



**పెళ్లకూరు, మేజర్న్యూస్:** చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయం వారి సహకారంతో చిన్న గొట్టిగల్లు మండలం లోని మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేశామని మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సీఈవో సీతారాం నాయుడు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. చిన్న గొట్టిగల్లు లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది.అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్లు డా. ఆమనీ,డా. మానస ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో 250 మంది కి పరీక్షలను ఉచితముగా నిర్వహించి 100 మంది కి ఉచితముగా మందులు పంపిణీ, 80 రోగులకు ఉచిత కంటి అద్దాలు, 70 మంది కి ఉచితంగా ఆపరేషన్ లు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు తిరుపతి జిల్లాలలోని ప్రతి మండల కేంద్రంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ ఉచిత శిబిరాలను కంటి సమస్యలతో బాధపడేవారు ఉపయోగించుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎ ఒ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రలయ సిబ్బంది జీవ న్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు కోసం వచ్చిన ప్రజలు కొరకు ట్రస్ట్ వారు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

## గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు గర్భిణులకు దాతలు అందించిన పౌష్టికాహారాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ షరీనా అబ్దిదారులకు అందించారు. మంగళవారం ఉదయం దాత బాలకృష్ణం రాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం అయినది. అనంతరం బాలకృష్ణం రాజు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, మంచి కార్యక్రమాలలో వారితో కలసి పనిచేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చెంచునారాయణ, రామ మోహన్, సురేష్ రెడ్డి, ప్రభాకర్, సుబ్బారావు, బాబు, ఆనంద్, ఇబ్రాహీం, శ్రీనివాసాచారి, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టేడు హై స్కూల్ విద్యార్థుల దాహం తీర్చిన ఎమ్మెల్యే పాశం సునీల్



**కోట, మేజర్ న్యూస్:** మండలం చిట్టేడు గ్రామంలోని నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం గూడూరు శాసనసభ సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ తాగునీటి కొరకు గౌరవించడం జరిగింది. ఈ సమస్యపై పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ననిమేల శ్రీనివాసులు, చిట్టేడు టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణపట్నం చంద్రశేఖర్ లు గూడూరు శాసనసభ సభ్యులును కలిసి, పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి కొరత ఉందని తెలియజేయగా, వెంటనే సమస్యకు స్పందించిన పాశం బోరు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈరోజు ఇచ్చిన హామీ ప్రకారం పాఠశాలకు మంచినీటి బోరూ ను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉడతా వారి పార్లపల్లి గ్రామస్తుల ఆందోళన



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉడతావారిపార్లపల్లి వద్ద భారతమాల రహదారికి భూ ములు కోల్పోయిన నిర్వాసితులు పరిహారం కోసం ఆందోళన చేపట్టారు. మంగళవారం ఉద యం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరి హారం వెంటనే చెల్లించాలని నిరసన తెలిపారు. భారతమాల ప్రాజెక్టులో భాగం గా నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను చేపడుతున్న మేఘ కంపెనీ వాహనాలను అడ్డుకున్నారు. ఇప్పటికే పలుమార్లు అడ్డుకున్న తొణుకుమాల, ఉడతావారిపార్లపల్లి గ్రామస్తులు వంతెన నిర్మించే వరకూ రహదారి నిర్మాణాన్ని సాగనివ్వమని తేల్చి చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. అధికారులు మా గోడు పట్టించుకోవాలని వేడుకోలు, అయినా గ్రామస్తుల ఆవే దనను పట్టించుకోని మేఘ కంపెనీ, అధికారులు. మిగిలిన రైతులకు నష్ట పరిహారం చెల్లించ కుండానే రహదారి పనులు చేసుకు పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు గ్రామం వద్ద అండర్ పాస్ నిర్మాణం బుట్ట దాఖలు చేస్తున్నట్లుగా వాళ్ల వ్యవహార శైలి ఉందని అండర్ నిర్మాణం చేయకుంటే పనులు అడ్డుకుంటామని పేర్కొన్నారు. మేఘ కంపెనీకి గ్రామస్తుల నుండి నిరసనలు వెలువెత్తుతున్నా నిరల్ల్యంగా వ్యవరిస్తుపన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నర్నారు. ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని ఉడతా వారి పార్లపల్లి రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## భరత్‌కు మెడికల్ సీట్ అభినందలు

**- దేవస్థానం మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఊరుం దూరు గ్రామంనకు చెందిన వైసీపీ నేత రంగయ్య కుమారుడు భరత్ కు ఎంబిబిఎస్ సీటు వచ్చినందుకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూ రు తారక శ్రీనివాసులు భరత్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఊరుందూరు గ్రామం హరిజనవాడకు చెందిన రంగయ్య కుమారుడు భరత్ కు ఎంబిబిఎస్ సీటు సాధించారు చాలా సంతోషకరంగా ఉంది. పిల్లలకు తెలియజేయడం ఏమనగా మన తల్లిదండ్లు ఏమి ఆస్తులు ఇచ్చారో ఎంత నగలు ఇచ్చారు అవన్నీ చూడకుండా మన తల్లితండ్రు ద్వారా తెలుసుకోవడం ఏమంటే విద్యా బోధన ఉన్నతమైన చదువు చదవగలిగితే మీ తల్లి తండ్రి మీరే చూసుకోగలతారని తెలిపారు. విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఉపాధ్యాయులని గౌరవిస్తూ ఉపాధ్యాయులు చెప్పే చదువును వారి యొక్క ఆశీస్సులతో ఉన్నత స్థానం ఎదగాలని మనస్ఫూర్తిగా తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.

## యూరియాపై వైసీపీ అనవసర రాద్ధాంతం



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: రైతులకు యూరియా కొరత లేనప్పటికీ వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ మండిపడ్డారు. మంగళవారం వెదురుకుప్పంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులందరికీ కూటమి ప్రభుత్వం యూరియాను పంపిణీ చేసినప్పటికీ వైసీపీ నాయకులు అన్నదాత పోరు అనే కార్యక్రమం ద్వారా ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం సబబు కాదన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదు కుంటున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న పోయినప్పటికీ రైతుల పేరుతో రాద్ధాంతం చేయడం ప్రజలు హర్షించరని ఆయన అన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సంస్థలోఅవినీతి జరిగిందంటూ నంద్యాలలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ని ఏపీ సిఐడి చేత అప్పటి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేయించారన్నారు. దీంతో నారా చంద్రబాబు నాయుడు 52 రోజులు జైల్లో గడపడంతో మహిళలోకం రోడ్డుపైకి వచ్చి చంద్రబాబునాయుడుకి మద్దతు ప్రకటించారు. ఆనాడు జీడీ నెల్లూరులో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆరు మండలాల టిడిపి శ్రేణులు మద్దతు ప్రకటించిన సంఘటనలు మరుపు రానివి అని ఆయన గుర్తు చేశారు.

## గతం మరిచారా ? వైసిపి ఆందోళనపై టీడీపీ నాయకుల పెదవి విరుపు



**గూడూరు, మేజర్‌న్యూస్:** వైసిపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగం ఏ విధంగా అబాసు పాలైంది పేదలు ఏ విధంగా ఇబ్బందులు పడింది మరిచారా అని తెలుగుదేశం నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మంగళవారం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను 20 నెలలోనే అమలు చేసాం కాబట్టే ఈ రోజు మా ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారని పేర్కొన్నారు. మేము ప్రజలలో ధైర్యంగా తిరుగు తున్నాం. బుధవారం అనంతపురంలో జరిగే "సూపర్ సిక్స్-సూపర్ హిట్" కార్యక్రమం చూడలేకే మీరు ఈ రోజు ఇలా నిరసనకు దిగారని విమర్శించారు. మీరు ఎంత చేసిన ప్రజలు ఇక మీ మాటలు నమ్మరని అన్న దాత పోరు పేరుతో వైసిపి నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించినా తమ ప్రభుత్వంలో స్వేచ్ఛగా ఆందోళన చేసుకోగలిగారని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల క్రితం సరిగ్గా ఇదే రోజు మీ ప్రభుత్వం హయాంలో టవర్ క్లాక్ సెంటర్ నందు మా పై జరిగిన అక్రమ అరెస్ట్ లకు ఎవరు సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ప్రజలకు గతంలో మీరు చేస్తున్న అన్యాయం పై మేము వినతిపత్రం, ప్రెస్ మీట్ లు పెట్టాలంటే మా ఇళ్ల ముందుకి వ్యాన్ లతో పోలీస్‌లు వచ్చి ఇంటిని చుట్టూ ముట్టి బయటకు రానిచ్చేవారు కాదన్నారు. తమకు అన్యాయం జరిగిందని ప్రశ్నిస్తే శ్రీకృష్ణ జన్మస్థానం చూపిన పాలన మీదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అడిగిన వారిని అడిగనట్లు ఇబ్బందులు పాలు చేసిఅడిగేందుకే భయం పడిన రోజులను గుర్తు చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతం అన్నట్లు జగన్ దిగి పోయిన తర్వాత ప్రజలు చంద్రబాబు ముఖ్యమంత్రిని చేసుకుని ప్రశాంతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇపుడు మీరు స్వేచ్ఛగా వెళ్లి ప్రెస్ మీట్ లు పెడుతున్నారు మీరు స్వేచ్ఛగా వెళ్లి వినతిపత్రం అందించి తిరుగుతున్నారు. అది ప్రజాస్వామ్యం గురించి తెలిసిన మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి, మీ ప్రభుత్వానికి పని తీరుకు నిదర్శనం అన్నారు. దమనకాండను సృష్టించిందే మీ ప్రభుత్వం దళితులపై మీరు జరిపిన దమనకాండ ప్రజలకు గుర్తుందని ప్రజలకు పెన్షన్లను మీ ప్రభుత్వం లాగ తీసేయలేదని అర్హులందరికీ ప్రభుత్వం పెన్షన్లను అందిస్తుందన్నారు. తల్లికి వందనం ప్రతి ఒక్క బిడ్డకి అందించామని మీ ప్రభుత్వంలాగ ఇంట్లో ఒక్కరికే అందించలేదన్నారు. ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి 15000 వేలు అందించాము. ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా ప్రతి ఒక్కటి అమలు చేసిన ఘనత మా కూటమి ప్రభుత్వంది. మీలా మోసపు మాటలు చెప్పి ఐదు సంవత్సరాలు సాగతీయలేదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభకు రాలేక ప్రజల్లో ఇబ్బందులు కలుగ చేస్తూ తిరగడం సిగ్గు చేటన్నారు. కనీసం సిగ్గూ చరం ఉంటే నిర్ణయాత్మకమైన ప్రతిపక్ష పోషిస్తే అభ్యంతరం లేదని ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకు పోతుందని పేర్కొన్నారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ : తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ , కూటమి పార్టీల అగ్రనేతలు పాల్గొననున్నారు.లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొననున్నారు. ఈ సభలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తారు. రూ. లక్ష కోట్లు పైగా వ్యయం చేస్తూ అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, ముఖ్యంగా పెన్షన్లు రూ 4 వేలుకు పెంపు, తారీకునే పంపిణీ , 64 లక్షల మందికి 35 వేల కోట్లతో సంవత్సరానికి అందజేయడం జరిగింది. దీపం -2 కింద 3 ఉచిత సిలండర్లు , 2,700 కోట్లతో సంవత్సరం ఖర్చు తో అమలు చేయడం తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి పథకం , 67 లక్షలు మంది పిల్లలుకు పదివేల కోట్లు సంవత్సరానికి ఖర్చు చేయడం మెగా డీఎస్సీ 16, 340 పోస్టులు భర్తీ చేయడం అన్న కాంటీన్లు , యూనివెర్సల్ హెల్త్ పాలసీ, 10 -50 లక్షలు కోట్లు పెట్టుబడులు సాధన , 9 లక్షలు మందికి పైగా యువత కు ఉపాధి అవకాశాలు కల్పన తదితర అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరిస్తారు ఎన్నికలు ముందు మూడు పార్టీలు తెలుగుదేశం , జనసేన , బిజెపి పార్టీలు కలిసి వచ్చాము , కలిసి గెలిచాం , కలిసి పనిచేస్తున్నాం , భవిషత్తులోను కలిసి యుంటాం అనే సందేశం , భరోసా రాష్ట్ర ప్రజల కు ఇవ్వనున్నారు. ?రేపటి భహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు మనవి చేస్తున్నాము . వైసిపి ఈరోజు ఇచ్చిన రైతు పోరు కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధి కార ప్రతి రెడ్డివారి గురవారెడ్డితో పాటు నియోజకవర్గ మహిళా అధ్య క్షురాలు కృష్ణవేణి మండల పరిషత్ ఉపాధ్యక్షులు జిఎస్ మురుగన్ పార్లమెంట్ ఎస్సీ అధికార ప్రతినిధి కేకే రమణ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులు పెంచండి

**డిపో మేనేజర్‌కి తెలుగుదేశం నాయకుల విజ్ఞప్తి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు శ్రీకాళహస్తి బస్సు డిపో నుండి వివిధ ప్రాంతాలకి బస్సు సర్వీసులు పెంచాలని టీడీపీ నాయకులు టౌన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ డీవీ నారాయణ, శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, వాకచర్ల గురప్ప శెట్టి లు కోరారు. మంగళవారం శ్రీకాళహస్తి డిపో మేనేజర్ చంద్రయ్యని కలిసి లేఖను ఆయనకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నైకి ప్రస్తుతం ఉన్న బస్సు సర్వీసులు సరిపోవటం లేదని స్థానికులు నుంచి వచ్చిన వినతులు మేరకు శ్రీకాళహస్తి డిపో నుంచి బస్సు సర్వీసులని పెంచాలని కోరారు. పొరుగున ఉన్న తమిళనాడు రాష్టానికి మధాహ్నాం మూడు తరువాత శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులే లేవని దీనివల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. అదే తమిళనాడు డిపో నుంచి అర్ధరాత్రి వరకు బస్సులు తిరుగుతున్నాయని దీని వల్ల మన సంస్థకి ఆదాయం తగ్గిపోతోందని సర్వీసులు పెంచాల్సిందిగా కోరారు. గతంలో శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రం నుంచి విజయవాడ, నెల్లూరు డిపో కి బస్సులు నడిచేవని వాటిని తొలగించారని వాటిని తిరిగి పునః ప్రారంభించాలని కోరారు. ఉదయం ఆరు గంటలు నుంచి నాయుడుపేటకి బస్సులు లేవని ఆ సమయంలో బస్సులు నడపాల్సిందిగా కోరారు. ఈ మేరకు డిపో మేనేజర్‌ని కోరారు.

## రైతులకు సబ్సిడీ యూరియా పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధి లోని చందం పంచాయతీ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.రైతులకు సబ్సిడీ యూరియా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజలు, వైసిపిని 11సీట్లుకు పరిమితం చేసినా..ప్రతిపక్ష హొదా లేకుండా చేసినా వారి తీరులో మార్పు కనబడలేదని..లేని అంశాలను కృత్రిమంగా క్రియేట్ చేసి, సోషల్ మీడియాలో ఇతర మార్గాల్లో ప్రభుత్వంపై చెడు అభిప్రాయం ఏర్పరచడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైసిపిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వైసిపికి ఇక భవిష్యత్తు లేదని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా వున్నారని, ఈ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తి గా వున్నారన్నారు.యూరియా ఒరిజినల్ కాస్ట్ 45కేజీల బ్యాగ్ 2150రూలు అని ప్రభుత్వం 266 రూలకు రైతులకు అందిస్తోందన్నారు. రైతులకు అవసరమైనంత యూరియాను అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ప్రభుత్వం వుంచిందని తెలిపారు. రైతులు కూడా యూరియాను మోతాదుకు మించి వాడటం వలన పండించే పంటలు కెమికల్ గా మారే అవకాశం వుందన్నారు.ముఖ్యంగా పాడిరైతులు పశువుల మేత కోసం పెంచే పశు గ్రాసంకు యూరియాను తక్కువుగా వాడాలని, ఎక్కువగా వాడటం వలన పాలు స్వచ్ఛతను కోల్పోయి కెమికల్ గా మారే ప్రమాదం వుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాధాక్రిష్ణమూర్తి, మేఘనాథం,తులసి బాబు,చల్లప్ప, గురుస్వామి, మోహన్, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఐడిపిఎస్ విద్యార్థులు అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలి

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్



విద్యార్థులు అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని కుప్పం డెవలప్మెంట్ అథారిటీ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ నేపాల్ దేశంలోని పోకార రాష్ట్రంలో నిర్వహించు అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడకు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కుప్పం విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గొప్ప విషయమన్నారు. అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడకు ఎంపికైన విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అంతర్జాతీయ క్రీడలకు విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశం తరుపున కుప్పం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. కుప్పం నియోజకవర్గం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కుప్పంలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అన్ని హంగులతో తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. కుప్పం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పేరు దేశంలో నిలబెట్టేందుకు కుప్పం నుంచి విద్యార్థులు దేశం దాటి వెళ్లడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం కుప్పం డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ బి.ఎం.దయానిధి, వార్డ్ కౌన్సిలర్ సురేష్ కుమార్, కడ పొలిటికల్ సభ్యులు వెంకటేష్, సతీష్, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్ రాజ్ ఉన్నారు.

**క్రీడల్లో ఆడేందుకు తమ పాఠశాల నుంచి ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది:- స్కూల్ చైర్మన్ బి.ఎం.దయానిధి...** ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ కుప్పం విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో ఆడేందుకు తమ పాఠశాల నుంచి ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని పాఠశాల కరస్పాండెంట్ బి.ఎం దయానిధ తెలిపారు. సెప్టెంబర్ 11వ తేదీన నేపాల్ దేశంలో నిర్వహించు అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడకు కుప్పం ఇంటర్నేషనల్ ఢిల్లీపబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన వి.జోశ్విక్, సాయి అశ్వంత్, తేజ్ రిషిత్, అర్జున్‌లను ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కుప్పం యాజమాన్యం అభినందనలు తెలిపారు.



# సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లను సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లాస్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ చైర్మన్ హోదాలో మాట్లాడుతూ డిప్యూటీ ఎస్పి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం వారు సూచించిన మేరకు కోస్టల్ పోలీస్ స్టేషన్ దుగ్గరాజు పట్నంకు సంబంధించిన కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మరమ్మత్తులకు, కాంపౌండ్‌వాల్ నిర్మాణం అంశాలకు సంబంధించి నిధులను అందుబాటు మేరకు పరిశీలించి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తమ వెంట ఆధార్ కార్డు, బయోమెట్రిక్ కార్డు తీసుకొని వెళ్లేలా చర్యలు చేపట్టడంతో పాటు వారికి అవగాహన కల్పించాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తూపిలి పాలెం దుగ్గరాజపట్నం బీచ్ లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మెరైన్ పోలీసు అధికారులకు సూచిస్తూ దానికి అవసరమయ్యే నిధులను సమకూరుస్తామని తెలిపారు. మన రాష్ట్రానికి చెందిన బోట్లు గుర్తించడానికి వాటికి నిబంధనల మేరకు కలర్ కోడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా మత్స్య శాఖ వారు కోస్టల్ సెక్యూరిటీ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు అవసరం మేరకు సముద్రంపై అక్రమంగా చేపల వేట జరగకుండా జాయింట్ పెట్రోలింగ్ చేయాలన్నారు. తమిళనాడు నుండి మత్స్యకారులు మెకనైజడ్ బోట్లతో అక్రమంగా మన వైపు ఉన్న సముద్ర జలాల్లో చేపలు పట్టడం జరుగుతోందని అధికారులు తెలుపగా సదరు అంశం ప్రభుత్వం దృష్టికి పరిష్కార దిశగా తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డిప్యూటీ ఎస్పీ జె.వెంకటరమణ, డిప్యూటీ ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ జి.బాలిరెడ్డి, కస్టమ్స్ ప్రివెంటివ్ డివిజన్ తిరుపతి అసిస్టెంట్ కమీషనర్ కె.విజయకుమార్, కోస్ట్ గార్డ్ అధికారి పీకే.సురేష్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, మెరైన్ పోలీస్ అధికారులు మాలకొండయ్య, అంజిరెడ్డి, కృష్ణపట్నం పోర్ట్ కన్జర్వేటర్ బివిఎల్ నరసింహులు పాల్గొన్నారు.

# హాథీరాంజీ మఠంకు ట్రస్ట్ బోర్డు ఏర్పాటు

## బంజారాల మనోభావాలను కూటమి ప్రభుత్వం గౌరవిస్తుంది

## పరిస్థితులకు అనుగుణంగా మఠం పునర్నిర్మాణం: దారునాయక్ వెల్లడి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి పరమ భక్తుడి అయినా శ్రీస్వామి హథీరాం



బావాజీ మఠంకు సంబంధించి ప్రచారంలో ఉన్న అవాస్తవాలను తోసిపుచ్చుతూ, బంజారాలకు ఎంతో సెంటిమెంట్‌గా ఈ మఠం నేడు పరిస్థితులకు అనుగుణంగా పునర్నిర్మాణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.దారు నాయక్ తెలిపారు. గాంధీ రోడ్డులోని శ్రీస్వామి హథీరాంజీ మఠం భవనాన్ని మఠం పరిరక్షణ సమితి మంగళవారం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ మఠంకు సంబంధించిన భూములు రాజకీయ నాయకుల కబంధ హస్తాలలో చిక్కుకుని ఇన్నేళ్లుగా అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. వీటన్నింటిని నిలువరించి భూములను కాపాడడానికి, బంజారా, లంబాడి, సుగాలి సామాజిక వర్గానికి చెందిన వారికి సేవాలాల్ మహారాజ్ తర్వాత ఆరాధ్య దైవంగా భావించే శ్రీస్వామి హథీరాం బావాజీ మఠం భవనాన్ని పరిరక్షిస్తూ, ఐఐటి తిరుపతి ఇచ్చిన నివేదిక ప్రకారం మరమ్మత్తులు చేసి భావితరాలకు అందించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తాము మాట్లాడుతామన్నారు. కావాలని కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా మఠం భవనాన్ని కూల్చి వేస్తున్నారని దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది బంజారాలకు సంబంధించి ఈ మఠం ఒక సెంటిమెంట్ అన్నారు. 1992లో మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన లచ్చిరాం నాయక్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, అదేవిధంగా ఒక ట్రస్టు బోర్డును బంజారా, లంబాడి, సుగాలి సామాజిక వర్గానికి చెందిన వారితో ప్రభుత్వం ఏర్పాటు చేసేలా కృషిచేసి, మఠంకు పునరజ్జీవం వచ్చేలా కృషి చేస్తామన్నారు. మఠం మండువా భవన ప్రాంతాలను నాయకులతో కలిసి దారు నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ సమితి అధ్యక్షులు అమృ నాయక్, టిడిపి ఎస్టీసెల్ కార్యదర్శి మనోహర్ నాయక్, సుబ్బయ్య, వెంకటరమణ నాయక్, కృష్ణయ్య పాల్గొన్నారు.

# చెరువులో అక్రమ నిర్మాణాలు అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమగానిపల్లి పంచాయతీ రాంపల్లి గ్రామానికి చెందిన వీరప్పకుంటచెరువులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని చెరువులలో అక్రమ నిర్మాణాలు అనే వార్తఈనెల 6వ తేదీ సూర్యపత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ వార్తకు స్పందించి ఎంఆర్‌ఓ రాము ఆదేశాల మేరకు ఆర్‌ఐ పనింద్ర భీమగానిపల్లి విఆర్‌ఓ నవాజ్‌బాషా చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని జె.సి.పి సహాయంతో కొంతమేరకు తొలగించారు. నిర్మాణం చేపడుతున్న వారు రెండు రోజులు గడువు ఇస్తే మేమే స్వచ్ఛందంగా కట్టడముకు ఉపయోగించిన రాళ్లను తీసివేస్తామని రాత పూర్వకంగా రాసి ఇచ్చి సంతకం చేయడంతో వారికి గడువు ఇవ్వడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు.

సూర్య ఎఫెక్ట్





# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి వారిని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నా పుట్టినరోజు నాడు శ్రీవారిని దర్శించుకోవడం అనవాయితీగా వస్తుందని, ఈ ఏడాది ఆ ఆ దేవదేవుడిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సేవలు ప్రజలు మరింత చేరువ అయ్యేలా చూడాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.





వీరితో పాటు భారత విమెన్ క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# తిరుపతిలో జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ నిర్వహించబడడం చారిత్రాత్మక ఘట్టం

**మన రాష్ట్రంలో తిరుపతి జిల్లా నందు జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌ను దేశం గర్వించదగ్గేలా సమన్వయంతో విధులు నిర్వహిద్దాం**

**తిరుపతి జిల్లాలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌కు సంబంధించి లైజన్ అధికారులకు శిక్షణా తరగతుల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ఎస్.వెంకటేశ్వర్**






**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌ను ప్రప్రథమంగా మన రాష్ట్రం, మన తిరుపతి జిల్లా నందు జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు గర్వించదగ్గేలా కలిసికట్టుగా నిర్వహిద్దామని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్‌తో కలిసి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరం నందు కాన్ఫరెన్స్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం స్థానిక కల్లెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 14, 15వ తేదీలలో తిరుపతి జిల్లా నందు జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌ను దిగ్విజయంగా నిర్వహించుటకు లైజన్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించుట పై దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ మన రాష్ట్రం, మన జిల్లా నందు మొట్ట మొదటి సారిగా జరుగుతుందని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవ సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చు ప్రముఖులకు ఎలాంటి లోటుబాట్లు లేకుండా, అవాంతరాలు ఏర్పడకుండా మౌలిక వసతులను కల్పించాలని దానికి తగ్గట్లుగా లైజన్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు 4 రోజుల పాటు విధులు కేటాయించిన ప్రతి అధికారి సమన్వయంతో లోటుపాట్లు లేకుండా వారికి కేటాయించిన విధులను నిర్వహించాలని తెలిపారు. అలాగే మన జిల్లా గురించి అందరు గొప్పగా చెప్పుకునే విధంగా వచ్చు ప్రముఖులతో సానుకూలంగా, గౌరవ ప్రధమైన భావంతో వ్యవహరించాలని వారి మన్ననలు పొందాలని తెలిపారు. ప్రముఖులకు ఏర్పాటు చేసిన వసతి గృహాలందు హెల్ప్ డెస్క్‌లను, వైద్య ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. వారికి వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, ప్రోటోకాల్ ఏర్పాట్లపై విభాగాల వారీగా అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందన్నారు. మహిళల సాధికారిత, నాయకత్వం, ఉపాధి అవకాశాలు, సామాజిక రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యంపై చర్చలు జరిపి, విధాన పరమైన సూచనలను తేల్చడం. దీనిలో భాగంగా వివిధ రాష్ట్రాల విజయవంతమైన మహిళా సాధికారిత మోడల్స్‌ను ప్రదర్శించున్నారు. తిరుపతిలో ఈ జాతీయస్థాయి కాన్ఫరెన్స్ జరగడం మన రాష్ట్రానికి, జిల్లాకు ఎంతో గర్వించ దగ్గ విషయమన్నారు. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరి మన్ననలు పొంది వచ్చిన ప్రముఖులు తిరుపతిలో జరిగిన కార్యక్రమం విజయంతంగా నిర్వహించారని, తెలిసేలా అందరు అధికారులు సమన్వయంతో వారి విధులను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారులకి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్ర మౌళి శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వచ్చు ప్రముఖులతో ఎలా వ్యవహరించాలనే విషయాలపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ కార్యాలయపు సిబ్బంది, రెవెన్యూ డివిజన్ అధికారి రామ్ మోహన్, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కల్యాణం పేరుతో అనధికార శ్రీనివాస కల్యాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విదేశాలలో శ్రీనివాస కల్యాణం పేరుతో అనధికార నకిలీ శ్రీనివాస కల్యాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంగళవారం టిటిడి హెచ్చరించింది. యూకే లోని శ్రీ అద్వైత సేవా సమితి పేరుతో ఓ సంస్థ 06.09.2025వ తేదీన యూనైటెడ్ కింగ్డమ్‌లోని స్లాఫ్ 1 3 వద్ద సింగ్‌సభ స్లాఫ్ స్పోర్ట్స్ సెంటర్‌లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన పత్రికను వాట్సాప్ గ్రూప్‌లలో వైరల్ చేశారు. సదరు శ్రీనివాస కల్యాణ మహోత్సవం కార్యక్రమానికి ఏపీఎన్ఆర్టీఎస్ నుండి ఎలాంటి అనుమతి లేదు, టిటిడి కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. అయినప్పటికీ ఆహ్వాన పత్రికలో టిటిడికి చెందిన లోగోను వాడారు. టిటిడి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఒక విధంగా భక్తులను తప్పుదారి పట్టిస్తూ గందరగోళానికి గురిచేయడమే. అంతేకాక ఆహ్వాన పత్రికలో ఉచితం అని పేర్కొన్నప్పటికీ ప్రత్యేక సేవలకు సంబంధించిన వివరాలు ఇవ్వలేదు. భక్తుల నుండి సేవా ఫీజుల పేరుతో వసూళ్ళు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఆహ్వాన పత్రంపై ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగా, భక్తుల రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు సేవా ఫీజు (566 పౌండ్లు) వసూళ్ళు చేస్తున్నట్లు సమాచారం కనిపించింది. డబ్బులు వసూలు చేసే అంశంతో పాటు టిటిడి కల్యాణ లడ్డూ ప్రసాదం, ఒక వెండి లాకెట్, ఒక నవరమ్ వేద వస్త్రం, అక్షింతలు, పసుపు, అమ్మవారి కుంకుమ, చీర, మంగళ్యం ధారం, జాకెట్టు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఫోటో ఫ్రేమ్ ఉన్నాయి. సదరు నకిలీ శ్రీనివాస కల్యాణ మహోత్సవంపై ఫిర్యాదు రావడంతో చర్యలకు విజిలెన్స్ శాఖను టిటిడి ఆదేశించింది. భక్తులను గందరగోళానికి గురిచేసే అనధికార కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది. టిటిడి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా టిటిడి పేరుతో శ్రీనివాస కల్యాణ మహోత్సవం జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## డిగ్రీ సీట్ల కేటాయింపులో విద్యార్థులకు నరకం

**విద్యామండలి నిర్లక్ష్యానికి విద్యార్థులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఉన్నత విద్యామండలి అధికారుల నిర్లక్ష్యానికి విద్యార్థులు బలవుతున్నారు. ఆదివారం రోజు డిగ్రీ ప్రవేశాల జాబితా విడుదల చేయాల్సిన అధికారులు ఇప్పటి వరకు విడుదల చేయకుండా వాయిదా వేస్తూ విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి సైతం మొట్టికాయలు తిన్న ఉన్నత విద్యామండలి వ్యవహారశైలిలో మార్పు రాలేదు. గత రెండు రోజులుగా కంటికి ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు కూటమి ప్రభుత్వం చుక్కలు చూపుతోంది. ఉన్నత విద్యా మండలిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో స్పందించిన అధికారులు బుధవారం సీట్ల కేటాయింపు నిర్వహిస్తామని తెలిపారు.

## యూరియా పంపిణీ పరిశీలించిన కలెక్టర్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెద్ద పంజాణి మండలం వీరప్పల్లి, కొలతూర్, పెద్దపంజాణి రైతు సేవ కేంద్రాలలో యూరియా రైతులకు ఎలా పంపిణీ చేస్తున్నారనే విషయాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ బాలాజీ, ఎపిఒ హేమలత, వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రమణ్యం, సర్పంచ్ పార్వతమ్మ అబ్బోడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు పోరుబాటలో పాల్గొన్న కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతు పోరుబాట కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.మంగళవారం సుళ్ళూరుపేట పట్టణం తొలుత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏఓ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను రైతులకు సరఫరా చేయాలని కోరుతూ అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతుల పక్షాన పోరాటం చేస్తున్న కార్యక్రమాన్ని కోటమి ప్రభుత్వం పోలీసులు ద్వారా అడ్డుకోవడం విచారకరమన్నారు. బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఇన్పుట్ సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు పక్కదారి

**షాడో సర్పంచ్ చేతివాటం**

**నిధుల దుర్వినియోగంపై ఎంపిడిఓకు ఫిర్యాదు**

**నిధులు పక్కదారి పై అధికారులు విచారణ చేపట్టాలి**

**గ్రామంలో కురువైన అభివృద్ధి పనులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పంచాయతీ పాలన గాడి తప్పుతోంది. దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలనే ఆలోచనలో ఓ షాడో సర్పంచ్ తన చేతివాటం ప్రదర్శిస్తున్నారు.ప్రజల సొమ్మును కాజేస్తున్నారు.పంచాయతీల



స్వర్ణముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా లక్షల రూపాయల నిధులు స్వాహా అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన పంచాయతీ నిధులను ఆ గ్రామ సర్పంచ్,షాడో సర్పంచ్‌గా ఉంటున్న ఓ కీలక నేత దుర్వినియోగం చేస్తున్నారంటూ అదేగ్రామానికి చెందిన కొంతమంది నాయకులు స్థానిక ఎంపిడిఓ ప్రమీలరాణికి వాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సర్పంచ్‌గా ఉంటున్న వ్యక్తి గ్రామ అభివృద్ధికి సహకరించడం లేదని 2021 సంవత్సరం నుండి 15వ ఆర్థిక నిధులు, జనరల్ ఫండ్, ఎస్.ఫ్.సి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో చేయని పనులను చేసినట్లు చిత్రీకరించి బిల్లులు పొందడం, అభివృద్ధి జరగకుండానే తప్పుడు ఎం.బుక్ రికార్డులను నమోదు చేసి నిధులు డ్రా చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. సమాచారం హక్కు చట్టం కింద దుర్వినియోగం అైన నిధుల వివరాలను గ్రామస్తులకు తెలియచేయాలని అప్పటి వరకు పంచాయతీ నిధులు ఆపుదల చేయాలని గ్రామస్తులు ఎంపిడిఓను కోరారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ఉంటున్న హరిజన,గిరిజన వాడలో త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.వీధి దీపాలు లేక గ్రామం అంధకారంలో ఉందన్నారు.డ్రైనేజ్ కాలవలు కూడ ఏర్పాటు చేయలేదని ఇలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే చేసినట్లు చూపించి పంచాయతీ నిధులను డ్రా చేసి ఏమి చేసారంటూ ప్రశ్నించారు. గ్రామస్తులు శిరసనంభేటీ సుందర్ రామి రెడ్డి, మల్లు ప్రసాద్, వేలూరు రమేష్ రెడ్డి, ముల్లు కృష్ణయ్య, అన్నంగి చంద్రయ్య, గుండాల సురేష్ గడ్డం పోలిరెడ్డి, ధనుంజయ, శీనయ్య, నవీన్ పాల్గొన్నారు.

**అక్రమ గ్రావెల్‌పై చర్యలు తీసుకోండి....** శిరసనంబేడు గ్రామంలో ఉంటున్న ఓ షాడో సర్పంచ్ గ్రామం నుండి అక్రమంగా గ్రావెల్ తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్‌ను సంబంధిత అధికారులు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యంత ప్రయోజనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** వివిధరకాల వస్తువుల పై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం ద్వారా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్, రెస్కో డైరెక్టర్ ఎన్.ఎస్ తులసీ నాథ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 330కు పైగా వస్తువులపై ముఖ్యంగా సిమెంట్, పాల వస్తువులు, సబ్బులు, నూనెలు తదితర వాటిపై జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తగ్గించిందన్నారు. బీమా పాలసీలపైనా జీఎస్టీని ఎత్తివేయడం శుభ పరిణామమని ఆయన పేర్కొన్నారు. నరేంద్రమోదీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ వ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి, రైతు కుటుంబాలకు గొప్ప ఊరటనిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, మధ్యతరగతి ప్రజలకు అవసరమైన వాహనాలు, ఎలాక్ట్రానిక్స్ వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయన్నారు. ఈ నిర్ణయం పేదలకు నరేంద్రమోదీ బహుమతి అని ఆయన అభివర్ణించారు.



## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణని కలిసిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి.రాధా కృష్ణన్ని ఢిల్లీలోని వారి నివాసంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారు ఎంతో ఆప్యాయతతో వారు నన్ను పలకరించి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనందున వారు నన్ను అభినదించడం చాలా సంతోషంగా తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తి కలంకారి వస్త్రంతో సత్కరించి, శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది. ఢిల్లీలోని శ్రీరామ మందిరాన్ని సి.పి రాధాకృష్ణన్‌తో కలిసి దర్శించుకోవడం జరిగింది.



## ముక్కంటి సేవలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత వాయు లింగేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికా రులు స్వాగతం పలికారు. ఆలయంలో రాహు కేతు పూజలు చేయించుకున్న ఆయనకు స్వామిఅమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశా రు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో స్వామి, అమ్మ వార్ల శేష వస్త్రాలు, చిత్రపటం, తీర్థ ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందించారు.



## వివాహ మహోత్సవానికి తుడా చైర్మన్‌కి ఆహ్వానం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈనెల 11 గురువారం చెన్నైలో జరగబోయే పిఎస్ 4 రెస్టా రెంట్ అధినేత శ్రీనివాసన్, వరలక్ష్మి దంపతుల కుమారుడు గౌతం శ్రీనివాసన్ వివాహ మహోత్స వానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించా లని తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ సి దివాకర్ రెడ్డిని ఆ సంస్థ మేనేజర్ చక్రపాణి ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఇందులో పిఎస్ 4 తిరుపతి ప్రతినిధులు ఉన్నారు.



## అన్నదాన పథకానికి విరాళం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి దాతలు మంగళవారం విరాళం అందజేశారు. కావలికి చెందిన కొండపి నాగలక్ష్మి నిత్య అన్నదాన పథకానికి రూ.1లక్ష 116 లను విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు.



## నానో.. జీవన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల వ్యవసాయ అధికారి కాంచన ఆధ్వర్యంలో మండల స్థాయి రైతుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రములోని వన్నె ముత్తేరి పంచాయతీ పరిధిలో గల పెద్ద ఉలసా పదవ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ నానో... యూరియా. నానో డిఏపి బయోఫెర్టిలైజర్స్ . ఏవిధంగా ఎంత మోతాదులో వాడాలన్న దానిపై రైతులకు అవగాహన కల్పించారు. నానో డిఏ పి . 8% నైట్రోజన్ , 16 % ఫాస్ఫరస్ కలిగి ఉంటుందని అదే విధంగా నానో డిఎపి యొక్క చిన్న కణాల కారణంగా పోషకాల వినియోగ సామర్థ్యం 90% కంటే ఎక్కువగా ఉంటుందని అన్నారు. అంతే కాకుండా విత్తన శుద్ధి . ఆకులపై పిచికారి చేయడానికి ఉపయోగిస్తారని అన్నారు. 500 యం యల్ నానో డి ఎపిని నీటిలో కలిపి మొక్కల ఆకులపై పిచికారి చేస్తారని తెలిపారు. దీంతో వరువుల వాడకం తగ్గడమే కాకుండా రైతులకు పెట్టు బడులు తగ్గి దిగుబడి పెరుగు తుందని అన్నారు. అనంతరం పి. యమ్ ప్రాణం ఫ్లెక్సీతో రైతులతో ర్యాలీ నిర్వహించారు.



## కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాల సహాయం

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వైసిపి ప్రభుత్వం అని అన్నారు. వ్యవసాయ పశు సంవర్ధక మత్స్య రంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**సరళీకృతంగా యూరియా సరఫరా:** వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాలకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగింద న్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకే సారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్‌కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షలు మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. లు ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. రాబోయే రబీ కాలానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 సంవత్సరంలో ఆర్ బి కే ల ద్వారా 292కోట్ల విలువ చేసే యూరియాను సరఫరా చేసామని తెలియజేశారు.

## రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి, రైతులను ఆదుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణ వైకాపా కార్యాలయం నుండి రైతన్నలతో కలిసి శ్రీకాళహస్తి డివిజన్ ఆర్డీవో కార్యాలయం ముందు అన్నదాత పోరు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, సత్యవేడు సమన్వయకర్త రాజేష్ తదితర వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రైతన్నలతో కలిసి వారికి న్యాయం జరగాలని మద్దతుగా ర్యాలీ చేస్తూ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా సహ రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ (తిరుపతి అండ్ శ్రీకాళహస్తి) ఓడూరు గిరిధర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వయ్యాల కృష్ణారెడ్డి, బ్రిరి సుదర్శన్ రెడ్డి, సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, పగడాల రాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్( సూళ్లూరుపేట అండ్ గూడూరు)బీరేంద్ర వర్మ, ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, పసల సుమతి, పసల ప్రియా. శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, గవర్ల కృష్ణయ్య, మణి నాయుడు, దయాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి ,ఆవరంజ రాజు, నిరంజన్ రెడ్డి, రమేష్, పలని, దామోదర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, హరిచంద్ర రెడ్డి, చలపతి రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు క్వాంటమ్ వ్యాలీ హాకథాన్ సెమీ ఫైనల్స్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళ వర్సిటీ వేదికగా బుధవారం జరుగనున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీ హాకథాన్ 2025 సెమీ ఫైనల్స్ ధృతి హాల్ అటహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమం పీఎం-ఉషా పథకంలో భాగంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, గౌరవ అతిథిగా ఎస్‌పిఎంవివి, వైస్ ఛాన్సలర్ ఆచార్య. వి. ఉమ, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రొఫెసర్ రిజిస్ట్రార్ ఎన్ రజిని హాజరు కానున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ ఆచార్య రోశయ్య సెమీ ఫైనల్ రౌండ్ కు అధికారిక పరిశీలకులుగా వ్యవహరించనున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతి టీమ్‌లో విజేతలకు రూ.10 వేలు, రన్నరప్‌లకు రూ.5 వేలు బహుమతిగా ఇవ్వనున్నారు. ఇందులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఫైనల్స్ పాల్గొంటారు. ఈ పోటీలలో నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాలకు చెందిన 18 కళాశాలల నుంచి నుండి 18 ఎస్‌పిటీసీలు, సుమారు 220 మంది విద్యార్థులు ఈ సెమీ ఫైనల్ రౌండ్‌లో పాల్గొంటారు. విద్యార్థులు ఆధునిక సాంకేతికతలు సామాజిక సమస్యల పరిష్కారానికి తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శిస్తారు.

## టీటీడీ వారు రవీంద్ర రెడ్డి ఘనంగా సన్మానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానానికి కూరగాయలను ఉచితముగా సరఫరా చేసే చిత్తూరు జిల్లా పలమనేరు రూరల్ మండలానికి చెందిన కాపుపల్లి రవీంద్రారెడ్డిని తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో వెంకటేష్ చౌదరి ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. అలాగే ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల్లో నాణ్యమైన కూరగాయలను సరఫరా చేయాలని కోరారు. అనంతరం వీరికి దర్శన ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు.



## దివ్యాంగుల విద్యార్థులకు మనోధైర్యాన్ని అందించాలి

**- జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ గౌరీశంకర్ రావు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల విద్యార్థులకు చేసే గొప్పసాయం మనోధైర్యాన్ని అందించడమే దివ్యాంగుల విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు సాగాలని వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ గౌరీశంకర్ రావు అన్నారు. నాయుడుపేట పట్టణంలోని హైస్కూల్లో తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ గౌరీశంకర్ రావు అధ్యక్షతన ఎంఈఓ మునిరత్నం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సమగ్ర సర్వశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్ రావు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం ఇతర అధికారులతో కలిసి జడ్పీ హైస్కూల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల సిబ్బందితో సమావేశం నిర్వహించి, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పదో తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా చూడాలని కోరారు. పిల్లలకు చక్కటి భోజనం, పరిశుభ్రమైన వాతావరణంలో పెట్టాలని, శుభ్రమైన తాగునీటిని అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంత పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం దివ్యాంగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీ రక, మానసిక వైకల్యం ఉన్న సుమారు వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. జిల్లా సమగ్ర సర్వశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులందరూ ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క రూ దివ్యాంగుల విద్యార్థులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారిపై సానుకూల దృక్పథం కలిగి ఉండాలని ఆయనసూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ మునిరత్నం, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.



## అనంతపురం సభ సక్సెస్‌లో భాగస్వాములు కండి

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** అనంతపురంలో బుధవారం సాయంత్రం జరగనున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభను సక్సెస్ చేసేందుకు ఎన్డీఏ కూటమి పార్టీలు ఫోకస్ పెట్టాయి. జనసేన పార్టీ రాయల సీమలో తనకు ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలను అనంతపు రంకు తరలించింది. బహిరంగ సభ ఏర్పాట్లను జనసేన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్ లు తిరుపతి జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి పరిశీలించడంతోపాటు జనం తరలింపుపై మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లతో కలిసి చర్చించారు. సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్ లు పిలుపునిచ్చారు. ఈ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌లు పాల్గొంటున్నారు.

## ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపుకు తేదీలు వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2025–28 ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు చెల్లింపుకు విద్యామండలి తేదీలను మంగళవారం వెల్లడించింది. ఇందులో భాగంగా ఈనెల 15వ తేదీ నుంచి వచ్చేనెల 10వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్ష ఫీజు చెల్లించాలని కళాశాలలకు ఉత్తర్వులు జారీ చేస్తూ ఆదేశించింది. అపరాధ రుసుముతో వచ్చేనెల 21వరకు గడువు ప్రకటించారు. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఏడాదికి థియరీ అండ్ ప్రాక్టికల్స్ కలిపి ఒక్కో విద్యార్థికి రూ.875లు చెల్లించాల్సి ఉంటుంది. అంటే థియరీ పేపర్లకు రూ.600లు, ప్రాక్టికల్స్ పరీక్షలకు రూ.275 లు చెల్లించాల్సి ఉంటుంది.

## డంపింగ్ యార్డ్‌పై గ్రామస్తులు అభ్యంతరం : కలెక్టర్‌కు వినతిపత్రం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం కు చెందిన చెత్తను సూళ్లూరుపేట మండలం కొన్నంభట్టు గ్రామానికి చెరువు సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై గ్రామస్తులు తిరుగు బాటు చేశారు. ఇందులో భాగంగా చెరువుకు చుట్టు పక్కల ఉన్న కొన్నంభట్టు, లక్ష్మీపురం, పెరిమిటి పాడు, గ్రామాలకు చెందిన ప్రజలు మంగళ వారం తిరుపతి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కొన్నంభట్టు రెవెన్యూ పరిధిలో 10 ఎకరాల బీడు భూమిని పురపాలక సంఘానికి కేటా ఇంచడం ద్వార అదే చెరువు ద్వారా 400 ఎకరాల సాగు భూమికి ఆ చెరు వే మాకు ఆధారం అని తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల మాకు త్రాగే నీరు కలిషితం కావడం తధ్యం అన్నారు. అంతే కాకుండా మా గ్రామాల్లో కిడ్ని, లివర్ డ్యామేజ్, వ్యాధులతో బాధపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ ను మా గ్రామం నుంచి పట్టణ పరిసర ప్రాంతాల్లోకి మార్చాలని కోరారు.

## ఘనంగా కట్ట పుట్టాలమ్మ జాతర



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని వివి పురం గ్రామ దేవత కట్ట పుట్టాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు మంగళవారం కట్ట పుట్టలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు కట్ట పుట్టాలమ్మ జాతర సందర్భంగా లక్ష్మీ కుమారి సిద్దయ్య శెట్టి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రభుత్వ ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు, ల్యాబ్ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గర్భవతులు క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. అలాగే గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. ముర్రుపాలు త్రాగించడం వలన బిడ్డల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అమ్ముణ్ణి, ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ పంకజం, ఎం ఎల్ హెచ్ పీ లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్‌కు అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డికి సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల చైర్మన్ డాక్టర్ నిరంజన్, భారతీయ వికాస్ పరిషత్ అధ్యక్షులు శ్రీధర్ అభినందించారు. ఈ మేరకు మంగళవారం తుడా చైర్మన్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తుడా చైర్మన్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# చీకటి రోజుకు రెండేళ్లు.. విజన్ కలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** సుమారు నాలుగు లక్షల మందికి శిక్షణ ఇచ్చి.. వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ కల్పన చేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుల విషయంలో.. నాటి వైకాపా సర్కార్ అక్రమంగా కేసులు నమోదు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసిన చీకటి రోజులకు రెండేళ్లు పూర్తయ్యాయని, అరెస్టును రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచం లోని తెలుగువారంతా తీవ్రంగా ఖండించారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో గుర్తుచేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... దేశంలోనే విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని.. ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉండి.. అభివృద్ధి పథంలో నడిపించే శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మాత్రమే ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేసిన వైకాపాకు గట్టిగా బుద్ధి చెప్పి.. 11 స్థానాలకే పరిమితం చేశారన్నారు. ఐదేళ్ల విధ్వంసం తర్వాత మళ్లీ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన జోరందుకున్నాయన్నారు. యూరియా కొరత విషయంలో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అనవసర రాజకీయాలను సృష్టిస్తోందని, కేంద్రంతో మాట్లాడి.. రైతులకు అవసరమైన యూరియాను తెప్పించి ఇస్తున్నా... వైకాపా నాయకులు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చొరవతో తిరుపతి–షిర్డీ రెగ్యులర్ రైలు ఏర్పాటు చేస్తూ రైల్వేశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.



## కూటమి ప్రభుత్వం పెట్టే ఆంక్షలకు భయపడం

- కదం తొక్కిన వైఎస్ఆర్సిపి రైతు విభాగం

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి రైతు విభాగం ఆధ్వర్యంలో భారీగా రైతులు వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు యూరియా పోరుబాట కార్యక్రమం లో కదం తొక్కారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి మిట్ట కూడలిలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ కృపా లక్ష్మి ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గత 16 నెలల కాలంలో రైతులను మేలు చేయకుండా, పల్లె ప్రాంత భూములు వెల వెల పోతున్నాయని, దీనంతటికీ కారణం కూటమి ప్రభుత్వమేనని రైతుల గ్రహించాలని సూచించారు. కొత్తపల్లి మిట్ట కూడలి నుంచి చిత్తూరుకు దాదాపు వందలాది బైక్ ర్యాలీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామ్రాజ్ ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం చిత్తూరు కేంద్రంగా ఉన్న ఆర్డిఓ కార్యాలయంకు చేరుకొని రైతుల పక్షాన ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ రాజ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మణి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి విజయబాబు, కుప్పయ్య, శేషాద్రి పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు ,నేతలు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్‌పై అవగాహన తెలుసుకోండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సిమ్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 కమ్మపల్లి పీహెచ్ సి లో నిర్వహించనున్న పింక్ బస్సు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమ్మపల్లి వైద్య అధికారి డాక్టర్ చత్రప్రకాష్ రెడ్డి కోరారు. మంగళవారం కమ్మపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు క్యాంపు ప్రారంభమవుతుందని అన్నారు. ఇందులో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు. సిమ్స్ డైరెక్టర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ వి కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె. నాగరాజ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు. స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పురుషులకు నోటి క్యాన్సర్, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మెమోగ్రామ్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ, పాపస్మియర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ వెంట తీసుకురావాలన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకు న్నారు. ఆలయం దర్శించుకును భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధికారి కృష్ణ నాయక్ భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరుబాటకు.... వైఎస్సార్సీపీ బాసట

- రైతులను మోసం చేయడం బాబుకి అలవాటు

మాజీ ఎమ్మెల్యే. కిలివేటి..

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే 'వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాతలకు బాసటగా వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోరు బాటకు సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ పరిధిలోని రైతులు . అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయితే పోరుబాట కార్యక్రమానికి అనుమతులు లేవని పోలీసులు నిరాకరించడంతో మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హోలీ క్రాస్ సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి రైతులకు యూరియా సహ అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఉచిత పంటల బీమాను పునరుద్ధించి అందరికీ వర్తింపజేయాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పర్యేక్షణలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటికం దీపిక, సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, నాయుడు పేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి, కలికి మాధవరెడ్డి, కృపాకర్ రెడ్డి, ఓట్టురు కిషోర్ యాదవ్, జడ్పిటిసి ప్రిస్కిల్లా మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు

- ఆరు ప్రదేశాలలో తనిఖీలు లక్షల విలువగల టపాకాయలు

స్వాధీనం : జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ సూర్యనారాయణ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో మంగళవారం చిత్తూరు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ సూర్యనారాయణ తమ సిబ్బంది కలిసి పట్టణంలో లైసెన్స్ లేని టపాకాయల షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోఆరు షాపులు తనిఖీ చేసి సుమారుగా లక్షల విలువగల టపాకాయలను స్వాధీనం చేసుకుని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు లైసెన్స్ లేకుండా టపాకాయలు అమ్ముతున్న షాపు యజమానులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా టపాకాయలను అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి. ఐ సుబ్బరాయుడు, ఎస్ .ఐ హరి ప్రసాద్, పుంగనూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ ను కలిసిన క్రీడాకారిని రజిని



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భారత హాకీ ప్లేయర్, శాప్ డైరెక్టర్ రజిని మంగళ వారం తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె తుడా చైర్మన్ కు జెర్సిని అందజేసి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలోని హాకీ గ్రౌండ్ లో టర్ఫ్ ఏర్పాటు చేయాలనీ కోరారు. జిల్లా నుంచి మరింతమంది హాకీ క్రీడాకారులు ఎదుగుతారని పేర్కొన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ టిటిడి చైర్మన్, టిడిపి ఉన్నతాధికారులతో చర్చించి టర్ఫ్ ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందులో జిల్లా డిఎస్డీవో శశిధర్ ఉన్నారు.

# సూర్యప్రభ వాహనంపై గణనాథుడి దర్శనం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27 వతేది బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారంరాత్రి వివిధ రకాల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమిళ పుష్పలతో అలంకరించిన. సూర్యప్రభ వాహనంపై వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ మూర్తులు ఊరేగుతూ భక్తులును అలరించాయి. శుక్రవారంతో నవదిన బ్రహ్మోత్సవాలు ముగిసి పోగా శనివారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ఆరంభమయ్యాయి. ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా మామంగళవారం ఉదయం ఆలయ వరుస ఉభయదార్లు అయిన 44 బొమ్మసముద్రం గ్రామానికి చెందిన కీర్తిశేషులు రాజమ్మ, రాజశేఖర్‌నాయుడు కుమారులు సి.ఇంద్రసేన నాయుడు, లక్ష్మీపతి నాయుడులు. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు వివిధారకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు తరువాత భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఆలయ గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదార్లు గర్భాలయం, అంత్రాలయం,అర్ధ మండపం, ఆణి వేటి మండపం, సుభధ మండపం వంటి ప్రదేశాలలో వివిధ రకాల పరిమిళ విదేశ పుష్పాలతో,మామిడి తోరణాలతో, అరటి బొద్దెలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తరువాత రాత్రి వివిధారకాల పరిమిళ పుష్పాలతో,రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగా అలంకరించిన సూర్య ప్రభ వాహనం పై సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఉరేగుంచారు. అలాగే ఆలయ ఉభయదార్లు గ్రామోత్సవంలో కళాశాలను తీసుకొచ్చి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈఓ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపర్ డెంట్లు, కోదండపాణి, వాసు,ప్రధాన అర్చకులు యన్. సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్, రాఘవేంద్ర, ధర్మేశ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ,రవి, లతోపాటు వేదపండితులు ఉభయదార్లు వివిధ సూధురా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.





# టీటీడీలో పనిచేయడం ఎన్నోజన్మల పుణ్యఫలం

### శ్రీవారి భక్తుల సేవలో తరించడంలో సంతృప్తినిచ్చింది: జె.శ్యామలరావు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడిలో పని చేయడం ఎన్నోజన్మల పుణ్యఫలమని టిటిడి నుండి బదిలీపై వెళ్తున్న ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం ఆయనకు సన్మాన సభ ఘనంగా జరిగింది. జె.శ్యామలరావు మాట్లాడుతూ తన కాలంలో చాలా దూర దృష్టితో విధానపరమైన పటిష్ట నిర్ణయాలు తీసుకుని అమలు చేశామన్నారు. టిటిడి అంటే మినీ గవర్నమెంట్ అని, తిరుమలలో భక్తుల సౌకర్యాలు ఓ వైపు, స్థానిక ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలు మరోవైపు, ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. తనకు నిత్యం పనిచేయడం మాత్రమే తెలుసునని, ప్రచారం చేసుకోవడం తక్కువ అని చెప్పారు. భక్తులు స్వయంగా తమకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేయడంపై ఆనందంగా ఉందన్నారు. భక్తుల నుండి అభిప్రాయ సేకరణ స్వయంగా చేపట్టి, లోపాలను సవరించుకుంటూ, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు. వచ్చే 25 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల నాణ్యతగా ఉండేలా పటిష్ట వ్యవస్థలను తీసుకొచ్చామన్నారు. ఉద్యోగుల సమిష్టి కృషితో భక్తులకు మెరుగైన సేవలు అందించడంపై సంతృప్తిగా ఉందన్నారు. ఐఏఎస్‌లకు టిటిడి ఈఓగా పనిచేయాలని ఉంటుందని, తాను కూడా ఈఓగా పనిచేయాలనే కోరిక ఉండేదని, అనుకోకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకు అవకాశం ఇచ్చారని, ముఖ్యమంత్రికి, తనకు సహకరించిన టిటిడి ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మానసభ ప్రారంభానికి ముందు బదిలీపై వెళ్తున్న ఈఓ జె.శ్యామలరావుకు శ్రీవారి ఆలయం, తిరుచానూరు ఆలయం, శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వర స్వామి ఆలయాల అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ విజయంతో బీజేపీ సంబరాలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నేడు జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించడంతో తిరుపతిలో భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. స్థానిక గోవింద రాజు స్వామి దక్షిణమాడా వీధిలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అందరికీ స్వీట్లు మంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథ్, కట్టమంచి చంద్రబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్ తొండ మునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏవన్ మస్తాన్, అన్నా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగస్థలం కార్యదర్శి కేఎన్.రాజా మండ్యం రమేష్‌యాదవ్, బంకు చంద్రారెడ్డి రాధారెడ్డి, పరంధామ పాల్గొన్నారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఘనంగా చెయ్యండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు నగరంలో ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేయాలని, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ నగరంలో పారిశుద్ధ్యం, తదితర అంశాలపై మంగళవారం నగరపాలక సంస్థ, టిటిడి అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో టిటిడి, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయం చేసుకుని పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సంచారం ఎక్కువగా ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్స్ ఎక్కువగా ఏర్పాటు చేయాలని తెలిపారు..అలాగే ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలంకరణలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫుట్‌పాత్‌లకు రంగులు వేయాలని, డివైడర్ల మధ్యలో మొక్కలు నాటి అందంగా తీర్చి దిద్దాలన్నారు. అదనంగా సిబ్బందిని ఏర్పాటు వేసుకుని నగరంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉండేలా అధికారులు సమన్వయం చేసుకుని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టిటిడి సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డీఈలు, శానిటరీ సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116




## సహకార సంఘాల అభివృద్ధికి సమన్వయంతో కృషి

**గూడూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సహకార సంఘాలకు మహర్దశ వచ్చిందని చిల్లకూరు సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కొండా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో జరిగిన సహకార సంఘాల బలోపేతంపై జరిగిన అవగాహన సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా సహకారం అందించాలని డిసిసిబి ఛైర్మెన్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మెట్టుకూరి ధనంజయ రెడ్డిని చిల్లకూరు, తిప్పగుంటపాళెం సంఘాల పర్సన్ ఇన్‌చార్జ్‌లు రామచంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఇఓ ఆర్ రామానాయుడు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహు కాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అదిక సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకున్నారు.



## కేంద్రీయ వ్యవసాయ పద్ధతిలోనే సాగు చేయండి

**- జిల్లా ఎరువుల కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణారావు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** కేంద్రీయ వ్యవసాయ పద్దతిలోనే సాగు చేయాలని రైతులు భూసార పరీక్షలు చేయించుకుని భూసార ఆధారిత ఎరువులను వినియోగించాలని ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువక కేంద్రం చిత్తూరు కో ఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణారావు సూచించారు. మంగళవారం పి. వి. పురం, సంజీవ రాయపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది. భూ రక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటల్లో సిఫార్సు చేసిన యూరియాను ఎకరానికి 105 కేజీలు వాడాలని అన్నారు. వరిలో పురుగులు తెగుళ్లు ఆశించడంతో దిగుబడి తగ్గిపోతున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పురుగు నివారణ మందులను వాడాలని అన్నారు. రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు పచ్చిరొట్టె ఎరువులు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మమత ,మాధవి, రైతు సేవా కేంద్రం పీహెచ్ ఏ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## వాసవికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం మైక్రోబయాలజీ విభాగం పరిశోధక విద్యార్థి కాపులూరు వాసవికి డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి.రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె జంతుశాస్త్రం విభాగానికి చెందిన ఆచార్యులు ప్రొఫెసర్ మారం రాజశేఖర్ పర్యవేక్షణలో "ఇన్వెస్టిగేషన్ ఆఫ్ బయోజెనిక్ సిల్వర్ నానోపార్టికల్స్ అగైన్స్ట్ మల్టీడ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియల్ స్ట్రేయిన్స్ ఐసోలేటెడ్ ఫ్రమ్ హాస్పిటల్ ఎన్విరాన్మెంట్ అండ్ దేర్ జెనెటిక్ బార్కోడింగ్ "అనే అంశం పై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించారు. ఇందుకుగాను వాసవికి డాక్టరేట్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఈమె పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో పరిశోధన పత్రాలు ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధన సదస్సుల్లో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. వాసవికి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

## ఆదాని స్మార్ట్ మీటర్లు వద్దు సాధారణ మీటర్లు ముద్దు - కాంగ్రెస్ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ఎలక్ట్రికల్ ఏడి ఆఫీసులో ఎలక్ట్రికల్ ఏడి ఆఫీస్ వద్ద స్మార్ట్ మీటర్లు వద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఆదాని స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీల పేరిట సామాన్య పేద ప్రజల పై ఆర్థిక భారాన్ని మోపడంపై కాంగ్రెస్ పార్టీ తరపున తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ విద్యుత్ శాఖ స్మార్ట్ మీటర్లు పేరుతో కొన్ని కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా సామాన్య పేద ప్రజలు పై ఆర్థిక భారం మోపి వారి యొక్క ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసే విధంగా తీసుకున్నటువంటి ఈ నిర్ణయాన్ని వెనువెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున ఈ స్మార్ట్ మీటర్ల పై తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడుతామని తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీలు పేరిట విద్యుత్ బిల్లులపై బారాన్నిమోపి



పేద ప్రజలు నిత్యవసరం అయినటువంటి విద్యుత్తును మరింత ఖరీదు చేస్తున్న విద్యుత్ సంస్థలు ట్రూ అప్ చార్జీలను పూర్తిగా రద్దుచేసి పేద ప్రజలకు మేలు చేకూరేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు అంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండలం యువజన అధ్యక్షులు ఆసిఫ్, రేణిగుంట మండలం ఓబిసి అధ్యక్షులు నగేష్, నాగరాజు, తేజ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో "అన్నదాత పోరు"

**గూడూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అలక్ష్యంతో అష్టకష్టాలు పడుతున్న అన్నదాతకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పారటీ ఆద్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం డివిజన్ కేంద్ర గూడూరులోని పాత బస్టాండ్ వద్ద గడియారం స్థంబం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు పడుతున్న అగచాట్లను గొంతెత్తి చాటారు. ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ మాట్లాడుతూ రైతే రాజు అని చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను వెన్నుపోటు పొడిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని మురళీధర్ అన్నారు. 2024 ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను కూటమి ప్రభుత్వం మోసగించినది అని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధేశాల మేరకు రైతులకు మద్దతుగా , రైతులు పడుతున్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వానికి వివరించుటకు గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల సమన్వయకర్తలు, నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, మేరిగ మురళీధర్లా పార్టీ నాయకుల కార్యకర్తలతో కలిసి గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు, వెంకటగిరి నియోజకవర్గల పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసిలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి హయంలో రైతులకు ఇబ్బందులు

**- టిడిపి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్రనాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ముఖ్యమంత్రి మరియు వ్యవసాయమంత్రి రైతు కోసం వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ధరలకు ఇవ్వడం , పచ్చిరొట్ట విత్తనాలు మరియూ ఆధునిక పిచికారి యంత్రాలు డోను దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పంపిని చెయ్యడం జరగింది. మరి ముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి రైతులకు గిట్టు బాట ధర కోసం ధర స్థిరికరణనిదులు విడుదల చేయటం జరిగింది, మన జిల్లా లోమామిడి రైతులకు కిలోకు అదనంగా నాలుగు రూపాయిలు గిట్టుబాట కల్పించడం జరిగింది , ఉల్లి రైతు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రి కి దక్కింది యూరియా ఎక్కడ కూడా బ్లాక్ మార్కెట్ జరగలేదు రైతు సేవా కేంద్రాలు మరియూ రైతు సహకారసంఘాలు ద్వార కేవలం. 270 రూపాయిలకు యూరియా బస్తా పంపిని చేయడం జరిగింది. యూరియా కొరత మన జిలాలో లేదు .గత ప్రభుత్వం హయాంలో రైతులు గురించి ఏ మాత్రం పట్టించుకోని పాలకులు నేడు రైతులు కోసం ముసలికనీరు కారచడం విడురంగా ఉంది తొట్టంబేడు మండలం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు తెలిపారు.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును ప్రవేశపెట్టిన

## శ్రీకాళహస్తి ఎంజిఎం స్కూల్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ఎంజిఎం స్కూల్ లో ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుద్లూరు మల్లికార్జున నాయుడు చేతులు మీదుగా ఏఐ రోబోటిక్ కోర్స్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుద్లూరు మయూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని రానున్న రోజుల్లో ఏఐ ఇంటెలిజెన్స్ కోర్సు మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థికి స్కూల్ దశ నుండి ఏ రోబోటిక్ కోర్సును నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన చదువులకు అత్యంత సులువుగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఏ రోబోటిక్స్ ను వినియోగిస్తారని తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పని చేయగలుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుద్లూరు మల్లికార్జున




నాయుడు, ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుద్లూరు మయూర్, కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్బరత్నం, స్కూల్ హెడ్మాస్టర్ ముని రత్నం నాయుడు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి పై ద్వేషపూరిత వ్యాఖ్యలపై ఖండన

## టిడిపి రాష్ట్ర ఎస్సీ కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం



**పూతలపట్టు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఒక షెడ్యూల్డ్ కులానికి చెందిన మహిళగా, రాజకీయ రంగంలో ప్రముఖ స్థానాన్ని సాధించిన వ్యక్తి. ఆమె రాజకీయాల్లోకి రాకముందు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన ఒక సామాన్య మహిళ,తన తల్లిదండ్రులిద్దరూ ఉపాధ్యాయులుగా ఉన్న నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తి. అయితే, ఇటీవల ఆమె టీచర్స్ డే సందర్భంగా సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్‌తో ఆమె మతం, కులం, మరియు వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని సనాతనవాదులు మరియు కొందరు రైట్ వింగ్ సమూహాలు తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. వంగలపూడి అనిత టీచర్స్ డే సందర్భంగా తన తల్లిదండ్రులతో కలిసి ఉన్న ఒక ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, తల్లిదండ్రులు మొదటి గురువులని, వారు తనకు జీవిత విలువలు, క్రమశిక్షణ, మరియు ధైర్యాన్ని నేర్పినట్లు పేర్కొన్నారు. ఈ పోస్ట్ సామాన్యంగా ఒక సాధారణ, భావోద్వేగ పోస్ట్‌గా కనిపించినప్పటికీ, ఆమె మతాన్ని ప్రశ్నిస్తూ దూషణలకు దిగారు. "ఆమె క్రిస్టియన్ కాదా?", "తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చారా?", "మీ తల్లిదండ్రులు గొర్రెలా?" వంటి అవమానకరమైన కామెంట్లు ఆమెపై విమర్శల వర్షం కురిపించాయి. ఈ ట్రోలింగ్‌లో ఆమెను "కన్వర్టెడ్ క్రిస్టియన్" అని పిలవడం, ఆమె తల్లిదండ్రుల మతాన్ని ప్రశ్నించడం, మరియు ఆమె హిందూ మతానికి నిజమైన భక్తురాలు కాదని ఆరోపించడం వంటి వ్యాఖ్యలు స్పష్టంగా మనువాద ధోరణిని ప్రతిబింబిస్తాయి. ఈ ధోరణి కులం మరియు మతం ఆధారంగా సామాజిక వివక్షను పెంపొందిస్తుంది, మరియు ఒక మహిళా రాజకీయ నాయకురాలిని, ఆమె సామాజిక నేపథ్యం ఆధారంగా, హేళన చేయడం ద్వారా ఆమె గుర్తింపును దెబ్బతీసే ప్రయత్నం చేస్తుంది. ఇది సమాజంలో ఇప్పటికీ ఉన్న కులవాద మరియు మతవాద ధోరణులను స్పష్టంగా బహిర్గతం చేస్తుంది.ఈ ట్రోలింగ్ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక మరియు రాజకీయ ధ్రువీకరణను స్పష్టంగా చూపిస్తుంది. ఒక మహిళా రాజకీయ నాయకురాలు, షెడ్యూల్డ్ కులం నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తి, రాష్ట్ర హెూం మంత్రిగా ఉన్నత స్థానంలో ఉంటూ కూడా, మతం మరియు కులం ఆధారంగా దాడులకు గురవుతున్నారు. ఇది సమాజంలో ఇప్పటికీ ఉన్న కులవాద మరియు మతవాద ధోరణులను బహిర్గతం చేస్తుంది. ఈ ఘటన సామాజిక మీడియా ఒక శక్తివంతమైన సాధనంగా ఉన్నప్పటికీ, దానిని దుర్వినియోగం చేయడం ద్వారా వ్యక్తుల గుర్తింపును, గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉపయోగించబడుతోందని చూపిస్తుంది. ఇది మహిళలు, ముఖ్యంగా దళిత మహిళలు, రాజకీయ రంగంలో ఎదుర్కొనే సవాళ్లను మరియు వారిపై వివక్షను స్పష్టంగా వెల్లడిస్తుంది.వంగలపూడి అనితపై జరుగుతున్న ట్రోలింగ్ కేవలం ఒక వ్యక్తిగత దాడి కాదు,ఒక షెడ్యూల్డ్ కులం మహిళను, ఆమె మతం మరియు కులం ఆధారంగా, హేళన చేసే ప్రయత్నంగా ఉంది. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోని అంతర్గత వైరుధ్యాలను, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని, మరియు సామాజిక వివక్షను స్పష్టంగా బహిర్గతం చేస్తుంది. ఈ ట్రోలింగ్‌ను తీవ్రంగా ఖండిస్తూ, సమాజంలో సమానత్వం, గౌరవం, మరియు సామాజిక న్యాయం కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. మహిళలు, దళితులు, మరియు ఇతర అణగారిన వర్గాల నాయకులపై ఇటువంటి దాడులు సమాజంలో మార్పు కోసం పోరాడే వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నంగా ఉన్నాయి. అందుకే, ఈ ట్రోలింగ్‌ను ఒక వ్యక్తిగత దాడిగా మాత్రమే కాక, సమాజంలోని పెద్ద సమస్యలను ప్రతిబింబించే ఒక సంఘటనగా చూడాలి, మరియు దీనిని అరికట్టడానికి సమాజం మరియు ప్రభుత్వం సమిష్టిగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నట్లుగా ఆనగల్లు మునిరత్నం తెలిపారు.

# గురువు సమాజానికి మార్గదర్శి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని మండల విద్యాశాఖ శాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ అన్నారు. కార్వేటి నగర్ మండలం హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడు తూ విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం గల పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నమన్నారు. గురువును మించిన వృత్తి లేదని ఏ స్థానంలో ఉన్న గురువు దగ్గర చదువుకున్న వారేనని గురువులకు ఎప్పుడు రుణపడి ఉండాలని తెలిపారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చంద్రశేఖర్ గీతా ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, పదవి విరమణ చెందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు నాదమునిరెడ్డి చంగల్ రాజు మోహన్ కుమారి, ఎస్టీయూ నాయకులు, యుటిఎఫ్, పి ఆర్ టి యు, ఏపీటీఎఫ్, వివిధ సంఘ నాయకులు, ఆటలు పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు.

# ఉద్యోగుల సమస్యలపై ఏపీటీఎఫ్ నిరసన వారం విజయవంతం చేయండి




**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి పై ఉద్యోగుల్లో చైతన్యం కలిగించడానికి ఏ పి టి ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేయబడుతున్నట్టు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి జగదీష్, పి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 17 వరకు వివిధ రూపాల్లో నిరసనలు చేపడతామన్నారు. 11 వ తేదీ నల్ల బ్యాడ్ లతో నిరసన 12 తేదీ మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శన13 తేదీ ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చుట14 తేదీ పాత తాలూకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన15 వ తేదీ జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శన 16, 17 తేదీలలో సీఎం మరియు సిఎస్ లకు వాట్సాప్ మెసేజ్ ద్వారా వినతులు కావున పై తెలిపిన తేదీలలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి కృషి చేయండి

## - సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య



**పెళ్లకూరు, మేజర్ న్యూస్** :శిరసనంబేడు గ్రామంలోని ప్రజలందరు పంచాయతీ అభివృద్ధి కి కృషిచేయాలని గ్రామ పంచాయతి సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలోని కొంతమంది వ్యక్తులు స్థానిక సర్పంచ్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. పంచాయతీలలో ఎక్కడా కూడా నిధులు దుర్వినియోగం కాలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు పంచాయతీ అభివృద్ధి కే ఖర్చు పెట్టామన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్య లేకుండా పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.గతంలో శిరసనంబేడు పంచాయతీకి ఉత్తమ పంచాయతీ అవార్డు కూడా దక్కిందన్నారు. ఇలాంటి అభివృద్ధి పదంలో నడుస్తున్న శిరసనంబేడు పంచాయతీ పై లేనిపోని ఆరోపణలు పెట్టి పంచాయతీ వ్యవస్థను భ్రష్టు పట్టించడం సరికాదన్నారు. పంచాయతీలో ఏమైనా సమస్యలు తలెత్తితే స్థానిక సర్పంచ్ కు తెలియజేయాలని వెంటనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో రైతన్నకు తోడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అన్నదాత పోరు నిరసన కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరుతున్న సమయంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తల్లిగారు ఇంట్లో అకస్మారక స్థితిలోకి వెళ్లడంతో విషయం తెలుసుకొని హుటాహుటిన నిరసన కార్యక్రమం నుండి హాస్పిటల్ కి బయలుదేరి వెళ్లారు. రైతన్న నిరసన కార్యక్రమం అనంతరం హాస్పిటల్ వద్ద బియ్యపు మధుసూదన్ రెడ్డిని పరామర్శించి వారి తల్లి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, సత్యవేడు సమన్వయకర్త రాజేష్ తదితర వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ను శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాస్పిటల్ వద్దకు వచ్చి పరామర్శించారు.



# యూరియా అందలేదని వ్యవసాయ కార్యాలయాన్ని చుట్టుముట్టిన రైతులు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని ఏ కొత్తకోట గ్రామపంచాయతీ రైతులు సోమవారం జరిగిన యూరియా పంపిణీలో మా గ్రామ పంచాయతీకి ఒక ప్యాకెట్ కూడా ఇవ్వలేదని మంగళవారం వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులకు నచ్చ చెప్పారు. ప్రస్తుతం సాగు ఎన్ని హెక్టార్లలో ఉందో వాటి ప్రకారమే యూరియా వచ్చిందని ఇంకా కొంత కొరత ఉందని త్వరలో ఇండెంట్ పంపిస్తామని రైతులకు అందరికి యూరియా అందుబాటులోకి తెస్తామని ఆయన తెల్పారు.



## ఈ ఆశకి విద్యార్హత మాత్రమే ఉంది ఇంకేమి లేవు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దయల్లకుంట్ల గ్రామపంచాయతీ లో గతం



లో పనిచేసిన ఆశాకార్యకర్త మరణించడంతో ఆస్థానం ఖాళీ అవడంతో ఆ స్థానం లో ఆరుగురు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అందులో అర్హత లేనివాళ్ళ కు సదరు పోస్టును ఇచ్చారని, గ్రామస్తులు ఈ ఆశ కారతయకర్తకు విద్యార్హత మాత్రమే ఉందని, ఇంకేమి లేవని వారు మంగళవారం చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోగల వైద్యాధాకారిణికి వినతిపత్రం ఇచ్చారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ ఆశకార్యకర్త పోస్టుకు అపాంయింట్మెంట్ ఇవ్వడం తమ పరిధికాదని,వచ్చిన పిర్యాదును ఉన్నతాధికారులకు పంపడం నా భాద్యత అని, పిర్యాదుదారులకు తెలియజేస్తూ, పిర్యాదును జిల్లా అధికారులకు ఇవ్వాలన్నారు.

## వివాదస్పద స్థలం పరిశీలనలో తహసీల్దార్ పార్వతి

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో వివాదస్పద స్థలాన్ని



తహశిల్దార్ పార్వతి పరిశీలించారు. మంగళవారం చౌడేపల్లి పరిధిలోని గోసల కురపల్లికి చెందిన మహేష్ కుమార్ చిత్తూరులోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా కలెక్టర్ సుమిత్ కుమార్ కు అర్జీ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో వివాహ స్పద స్థలాన్ని తాహశిల్దార్ పార్వతి పరిశీలించారు. రికార్డులను పర్యవేక్షించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉన్నతాధి కారులకు నివేదిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

**యాదమరి, మేజర్‌న్యూస్:** గర్భిణీలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమని మండల వైద్యాధికారి



అనిల్ కుమార్ చెప్పారు. మంగళవారం స్థానిక పీహెచ్సీ నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే మాతా శిశు మరణాలు అరికట్టవచ్చని అన్నారు.గర్భస్థ సమయంలో షుగర్, బీపీ, రక్త హీనత వస్తుందని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం, మందులు వేసుకోవాలన్నారు. అనంతరం ఆయన ఫ్యామిలీ డాక్టర్, స్కానింగ్, వైద్య చికిత్సలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని గాంధీభవన్ పరిసరాలతో పాటు, అలిపిరి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఉదయం పరిశీలించారు. గాంధీభవన్‌లో బోరు మరమ్మతులు చేయించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేయించాలని భవన్ సభ్యులు కోరారు. కాలువల్లో చెత్త లేకుండా తొలగించాలని, బోరు మరమ్మతులు చేసి, మురుగునీరు వెళ్ళే పైపులైన్ బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. అలిపిరి పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాల వారు చెత్త చెదారం రోడ్ల పక్కన వేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, రేవతి, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మధు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## రైతులకు బాసటగా ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు







**పలమనేరు, మేజర్‌న్యూస్:** రైతులకు బాసటగా ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు అనే కార్యక్రమం వైయస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో పలమనేరు పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, రిజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, కృష్ణమూర్తి,హాజరైనారు. స్థానికపట్టణంలోని సిల్క్ ఫార్మ్ వద్ద నుండి రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎరువుల సమస్యలు తీర్చాలని ఆర్డిఓ భవానికీ వినతిపత్రం అందజేశారు. అనంతరం మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను ఆదుకునేవారు లేక పంటలు చేయడానికే భయపడే పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో నెలకొందన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంట బీమా, రైతు భరోసా, సబ్సిడీ రుణాలు వంటి అనేక పథకాల ద్వారా రైతులను ఆదుకుంటే ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన పథకాలు ఇవ్వకపోగా,ఎరువులను బ్లాక్ మార్కెట్ విక్రయిస్తున్నారని తెలిపారు. రైతుల రక్తం తాగుతోందని మండిపడ్డారు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేశారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, మల్లికా రంగనాథం, కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, మండి సుధా, మురళీకృష్ణ, రహీమ్ ఖాన్, ఎస్‌కేఎస్ జాఫర్, నాగరాజ్, క్యూ డి ఎస్ రాజేష్, కోదండరామయ్య, శ్యాంసుందర్ రాజ్, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, చాన్నా కమల్, రఘునాథ్, రాజారెడ్డి, గిరి రాజారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, చంద్రప్ప, ప్రహల్లాద, బాగా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట శిశు సంక్షేమ ప్రాజెక్ట్ అధికారి జ్యోతి కిరణ్ ఆధ్వర్యంలో సంకల్ప అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మంగళంపాడు గ్రామంలో ఉన్న అంగన్‌వాడి కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న బాల్య వివాహాలు అరికట్టాలన్నారు, చిన్న వయస్సులో పెళ్లి చేసు కుని పిల్లలను కనడం వల్ల వారి ఆరోగ్యానికి మంచిది కాదని తెలియ చేశారు. బాల్య వివాహాలు చేయకుండ అంగన్ వాడి కర్కర్లు, హెల్త డిపార్ట్ మెంట్ సహకారంతో బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరము అన్న విషయాన్ని వారి తల్లి తండ్రులకు అవగాహన కల్పించానన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మునీషా, అంగన్ వాడి వర్కర్ శశికళ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు



**తిరుపతి, మేజర్ న్యూస్:** బీజేపీ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేసి 152 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించిన సిపి రాధాకృష్ణన్ నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మధుసూదన్ జల్లి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.1957లో తమిళనాడులో జన్మించిన రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసు నుండే ఆర్‌ఎస్‌ఎస్, జనసాంగ్‌లో సేవలు ప్రారంభించి, 1998లో కోయంబత్తూరు నుండి ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లో గుర్తింపు పొందారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా, అనంతరం జార?ండ్, తెలంగాణ, మహారాష్ట్ర గవర్నర్ హెూదాల్లో సేవలు అందించారు.రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవిని అలంకరించడం దేశానికి గౌరవకరమైన విషయం. ఆయన క్రమశిక్షణ, అంకితభావం, పార్టీ పట్ల నిబద్ధత మనందరికీ ఆదర్శం" అని మధుసూదన్ జల్లి పేర్కొన్నారు.452 ఓట్లతో విజయాన్ని సాధించిన %చీణాూ% అభ్యర్థి రాధాకృష్ణన్ గెలుపు, దేశ అభివృద్ధి పట్ల మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని ఆయన అన్నారు.ఈ సందర్భంలో సిపి రాధాకృష్ణన్‌కు రాష్ట్ర బీజేపీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.